క్లుప్తంగా

హనుమాన్ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో రూ.50లక్షలతో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయంలో శుక్రవారం గడప పెట్టే పూజలు నిర్వహించారు. సర్పంచ్ నిమ్మ లక్ష్మి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ మాజీ సలహాదారు కేవీ రమణాచారికి, రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ నునుగొండ మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అపెరా సుల్తానా, ఉపసర్పంచ్ మహేందర్, మాజీ సర్పంచ్ నర్సయ్య, రామాలయ కమిటీ చైర్మన్ నర్సయ్య, లింగాల నర్సయ్య, నిమ్మ సుధాకర్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

మేరు సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఎన్నికైన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: మేరు సంఘం జిల్లా ఎన్నికలు శుక్రవారం జరిగాయి. 13 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. సిరిసిల్లకు చెందిన ఓదెల శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పోలంపల్లి దేవేందర్, కోశాధికారిగా తెంటరవేణి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గట్ల మీనయ్య, మల్లేశం, టి.నర్సయ్య, నాంపెల్లి, మందన దుర్గేశ్, వేటుకూరి సతీశ్‌కుమార్, గట్ల కాశయ్య, మోతె రవి ఎన్నికయ్యారు.

విహారయాత్రకు విద్యార్థులు



ద్వారక తిరుమల ఆలయంలో విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం విహారయాత్రకు తరలివెళ్లారు. పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు ద్వారక తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. దారిలో పలు ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఐదురోజుల పాటు విహారయాత్ర కొనసాగనుంది. కార్యక్రమంలో విద్యార్థుల వెంట ప్రధానోపాధ్యాయుడు దబ్బెడ హన్మాండ్లు, ఉపాధ్యాయులు బాధ గోపి, తుమ్మల మధుసూదన్, దరిపెల్లి శ్రీనివాస్, రాములు, తదితరులున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ముస్తాబాద్: మండలంలోని చీకోడులో ప్రజాపాలన గ్రామసభలో బైతి నాగరాజు సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అదే గ్రామానికి చెందిన రాజ్‌కుమార్‌కు దొరకగా పోలీసులకు అప్పగించాడు. విచారించిన హెడ్‌కానిస్టేబుల్ భూమయ్య నాగరాజుకు సెల్‌ఫోన్‌ను అప్పగించారు. పోలీసులు రాజ్‌కుమార్‌ను అభినందించారు.

దర్గాలో ప్రార్థనలు

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం పట్ల ఆపార్టీ నాయకులు సిరిసిల్ల సాయినగర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీనియర్ నాయకుడు చెప్యాల మధు దర్గాలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, ఐలయ్య, మహ్మద్ రఫీ, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారంటీలు అందిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. మండలంలోని అల్మాస్‌పూర్‌లో ప్ర జాపాలన గ్రామ సభకు హాజరై మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

వీర్నపల్లి: మండలంలోని రంగంపేట గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను సర్పంచ్ నందగిరి లింగం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. టీబీ రోగులకు నెలకు రూ.500 చొప్పున కేంద్రం ఆర్థికసాయం అందిస్తోందని ఉపాధిహామీ, వైద్యం, విద్య, వ్యవసాయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల గురించి వివరించారు. పలువురికి ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం సంకల్ప యాత్రలో భాగంగా ప్రతిజ్ఞ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మహేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు పూర్తయ్యేదెన్నడో?

- ముగియనున్న సర్పంచుల పదవీకాలం
- పెండింగ్‌లో బిల్లులు
- ముందుకురాని కాంట్రాక్టర్లు
- మిగిలింది నెల రోజులే



ఇది మండలంలోని తుర్కాషినగర్ గ్రామ పంచాయతీ. 2018 ఆగస్టు 2న గత ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించింది. ఫాజుల్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హామ్లేట్ విలేజ్‌ను గ్రామంగా ప్రకటించడంతో గ్రామస్తులు సంతోషపడ్డారు. అప్పటి ప్రభుత్వం ఏకగ్రీవంగా పంచాయతీని ఎన్నుకుంటే రూ.10 లక్షల నజరానా ప్రకటించారు. కానీ ఐదేళ్లు పూర్తయినా ఇప్పటివరకు నిధులు మంజూరుకాలేదు. నూతన గ్రామ పంచాయతీగా ప్రభుత్వం మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. అంగన్‌వాడీ కేంద్రం కోసం నిర్మించిన భవనంలోనే గ్రామ పంచాయతీ భవనాన్ని కొనసాగిస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న బాలరాజుపల్లి పంచాయతీ భవనం

వేములవాడరూరల్: మండలంలో 17 గ్రామాలుండగా ఇందులో ప్రధానంగా శిథిలావస్థలో ఉన్న బాలరాజుపల్లి, నమిలిగుండుపల్లి, లింగంపల్లి గ్రామాలతో పాటు తుర్కాషినగర్ గ్రామానికి కూడా నూతన భవనం నిర్మించేందుకు ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ ఇప్పటివరకు లింగంపల్లి గ్రామ పంచాయతీ మాత్రమే పనులు పూర్తయి ప్రారంభించారు. బాలరాజుపల్లి గ్రామ పంచాయతీ పనులు తుదిదశకు చేరుకున్నాయి. నమిలిగుండుపల్లి, తుర్కాషినగర్ గ్రామాల్లో ఇప్పటి వరకు స్థలాన్ని కూడా గుర్తించలేదు.

30 రోజుల పదవీకాలం

సర్పంచ్‌లు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ప్రధానంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ జనవరి 30తో పదవికాలం ముగుస్తున్నా హామీలు నెరవేరడం లేదు. పంచాయతీ మంజూరు చేసినా పనులు మాత్రం ప్రారంభంకాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలను ఈజీఎస్‌తో కలిపి సర్పంచ్‌లే చేసుకోవాలని ప్రభుత్వం సూచించగా కొందరు సర్పంచ్‌లు పనులు చేసేందుకు ముందుకు రాలేదు. ఈ భవనాలు నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ముందుకురాకపోవడంతో మంజూరైన నాలుగు గ్రామ పంచాయతీలకు గాను రెండు గ్రామ పంచాయతీలు అలాగే మిగిలిపోయాయి.

లక్షల్లో పెండింగ్ బిల్లులు

సర్పంచ్‌ల పదవికాలం కొన్నిరోజుల్లో ముగియడంతో ఐదేళ్లలో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో చేసిన పనులకు గాను చాలామంది సర్పంచ్‌లకు బిల్లులు రావాల్సి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు నిలిచిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం, నెలరోజుల్లో పదవీకాలం ముగియనుండగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. కొందరు సర్పంచ్‌లు అప్పులు తీసుకువచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారు. పదవీకాలం ముగిసేలోపు బిల్లులు రాకపోతే పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుందని ఓ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బిల్లులు చెల్లించాలి



సర్పంచ్‌ల పదవీకాలం వచ్చేనెలతో ముగియనుంది. ఇప్పటికే గ్రామాల్లో చాలా అభివృద్ధి పనులు చేశాం. వాటిబిల్లులు మాత్రం గత ప్రభుత్వం చెల్లించలేదు. పదవీకాలం ముగిసేలోపు ఎలాగైనా బిల్లులు మంజూరు చేయాలి.

– సామ కవిత, సర్పంచ్, లింగంపల్లి

ఇబ్బంది పడుతున్నారు



సర్పంచ్‌లు గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. పదవీకాలం కూడా దగ్గర పడడంతో కనీసం ఈ ప్రభుత్వమైనా పదవీకాలం ముగిసేలోపు బిల్లులు మంజూరు చేయాలి.

– ఏశ తిరుపతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

రెండు భవనాలు ప్రారంభం కాలె



వేములవాడ రూరల్ మండలంలో నాలుగు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. అందులో ఒకటి పూర్తికాగా మరొకటి తుదిదశకు చేరుకుంది. ఇంకా రెండు పంచాయతీ భవనాల పనులు ప్రారంభం కాలేదు. సర్పంచ్‌ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

– రాంరెడ్డి, ఎంపీడీవో, వేములవాడ రూరల్

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మామిడిపల్లిలో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మండలంలోని మామిడిపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి తొలిసారిగా వచ్చిన విప్ శ్రీనివాస్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డుల పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, దీని ద్వారా సామన్యులకు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందుతాయన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సర్పంచ్ కొక్కుల భారత, ఎంపీపీ చంద్రయ్య, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశానికి హాజరు

కోనరావుపేట: మండలం సుద్దాల ఎంపీటీసీ కాశవేణి మమత–మహేశ్‌ల నూతన గృహప్రవేశానికి బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరయ్యారు. వారివెంట ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలు.. పరామర్శలు

- సిరిసిల్లలో బిజీబిజీగా కేటీఆర్
- మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గడిపిన మాజీ మంత్రి
- బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ పర్యటన



గృహ ప్రవేశానికి హాజరైన కేటీఆర్

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సిరిసిల్ల పర్యటనలో బిజీబిజీగా గడిపారు. హైదరాబాద్ నుంచి పట్టణానికి మధ్యాహ్నం 12గంటలకు వచ్చిన ఆయన పార్టీ నేతలతో కలిసి వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈనెల 25న కౌన్సిలర్ వేముల రవి గృహప్రవేశం జరగగా వారింట్లో భోజనం చేశారు. పార్టీ నాయకుడు సాయికృష్ణ–విమల వివాహానికి హాజరయ్యారు. సుందరయ్య నగర్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించారు. కౌన్సిలర్ రాపెల్లి దినేశ్ మాతృమూర్తి, మాజీ కౌన్సిలర్ దార అశోక్ తండ్రి, బీఆర్ఎస్ రెండోవార్డు అధ్యక్షుడు పత్తిపాక రఘునందన్ తండ్రి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలు.. అభినందనలు

విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ఆవిష్కరించారు. అధ్యక్షుడు తిప్పర్తి రమేశ్, ప్రధాన కార్యదర్శి సజ్జనం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సజ్జనం విద్యాసాగర్, చొప్పదండి శ్రీనివాస్, వెంకటస్వామి, విశ్వజ్ఞచారి తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల నుంచి శబరిమలైకి 1450 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి డిసెంబర్ 14న అయ్యప్పస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుర్రం దేవదాసు స్వామిని ఎమ్మెల్యే కేటీఆర్ అభినందించారు. 18 ఏళ్ల మాలధారణ పూర్తిచేసిన సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రం అందజేత

తంగళ్లపల్లి: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు మండల నాయకులు శుక్రవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3నుంచి 6 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, గజభీంకార్ రాజన్న, కోడి అంతయ్య, అంకారపు రవీందర్, ఎగుమామిడి వెంకట రమణ రెడ్డి, పడిగెల రాజు, పెద్దూరి తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలోని బీవైనగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని వారితో సరదాగా గడిపారు.



క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపు



బోయినపల్లి(చొప్పదండి): క్రీడలతో యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న చెన్నాడి మార్తండరావు స్మారక క్రీడాపోటీలు శుక్రవారం ముగిశాయి. యువకులకు కబడ్డీ, వాలీబాల్, విద్యార్థులకు డ్రాయింగ్, భగవద్గీత శ్లోకాలు తదితర పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన యువకులు, విద్యార్థులకు బహుమతులు అందించారు. వాలీబాల్ పోటీల్లో శాత్రాజ్‌పల్లి, కబడ్డీ పోటీల్లో బోయినపల్లి జట్లు ప్రథమ స్థానం సాధించాయి. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చెన్నాడి రాజ్యలక్ష్మి, చెన్నాడి రాము బాబు, చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచులు గుంటి లతశ్రీ, జోగినపల్లి ప్రేమ్‌సాగర్ రావు, ఎంపీటీసీ సంబ బుచ్చమ్మ, డబ్బు మమత, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ రవీందర్‌రావు, జోగినపల్లి సంపత్‌రావు, సత్తినేని భాగ్యలత, ఎంఈవోశ్రీనివాస్ దీక్షిత్, పీఈటీ సీహెచ్. సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని కస్బెకట్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు చీమల ప్రశాంత్ జనవరి 4న జరిగే తన వివాహానికి హాజరుకావాలని శుక్రవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆహ్వానించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు ఉన్నారు.

రామయ్య అక్షింతలతో శోభాయాత్ర

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంట, పోతుగల్‌లో అయోధ్య రామమందిర అక్షింతలతో భక్తులు శుక్రవారం శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ మందిర అక్షింతలకు పోతుగల్ శ్రీ శివకేశవుల ఆలయంలో పూజలు చేశారు. మద్దికుంటలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేసి గ్రామంలో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. ఎంపీపీ శరత్‌రావు, సర్పంచ్‌లు గౌతంరావు, భాగ్యశ్రీ, నాయకులు ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, వరదవెల్లి తదితర గ్రామాల్లో అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన రాములోరి అక్షితలతో శుక్రవారం శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆయాగ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కవులు, విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించే రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రచార కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పర్శరాములు కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం తెలుగు మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభలకు వాగ్గేయకారులు అందెశ్రీ, గోరేటి వెంకన్న, సినీ రచయితలు భాస్కరభట్ల, శ్రీనాథ్, సినీనటులు తనికెళ్ల భరణి, అలీ తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలకు సాహితీకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీఎంకు వినతి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారు లోని జూనియర్ కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేయాలని శుక్రవారం మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. రాచర్ల జూనియర్ కళాశాలలో చదువుకునేందుకు మండలంలోని రాచర్ల తిమ్మాపూర్, పదిర, గుండారం, వెంకటాపూర్, వీర్నపల్లి మండలాల నుంచి నిత్యం విద్యార్థులు వెళ్తారు. బస్టాప్ లేకపోవడంతో గొల్లపల్లి బస్టాండ్‌లో దిగి రెండు కిలో మీటర్లు కళాశాల వరకు నడవాల్సి వస్తోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. త్వరలోనే రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేస్తామని డీఎం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

నేడు మున్సిపల్ సమావేశం

సిరిసిల్లటౌన్: మున్సిపల్ సాధారణ సమావేశం కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన శనివారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తు ఫారాలు విక్రయించొద్దు

ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తు ఫారాలను ప్రైవేటు వ్యక్తులు, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు విక్రయించొద్దని సిరిసిల్ల మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ తెలిపారు. దరఖాస్తుదారులకు వార్డుసభల్లో ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

బెల్ట్‌షాపులపై కొరడా

సిరిసిల్లక్రైం: అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాపులపై పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. ఎస్సై మల్లేశం తెలిపిన వివరాలు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో అనధికారకంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేశారు. నిల్వచేసిన దాదాపు 50బీర్లు స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీపీవో రవీందర్

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ కోరారు. మండలంలోని రాచర్ల తిమ్మాపూర్, అల్మాస్‌పూర్, బాకూర్‌పల్లి తండా, గుంటపల్లి చెరువుతండా గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండోరోజు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. తిమ్మాపూర్‌లో 662, అల్మాస్‌పూర్‌లో 568, బాకూర్‌పల్లి తండా 87, గుంటపల్లి చెరువుతండాలో 39మంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ రామచంద్రం, సర్పంచ్‌లు రవీందర్, మంజుల, అధికారులు పాల్గొన్నారు.

కోనరావుపేట(వేములవాడ): గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని జెడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. వట్టిమల్ల, గొల్లపల్లి(వట్టిమల్ల), ధర్మారం, మర్తనపేట గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా వట్టిమల్లలో ప్రారంభించారు. ఎంపీపీ చంద్రయ్య, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు.

1,432 దరఖాస్తులు

మండలంలోని గొల్లపల్లి, వట్టిమల్ల, ధర్మారం, మర్తనపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 1,432 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

వేములవాడరూరల్: మండలంలోని అచ్చన్నపల్లిలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీఓ రాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం ఆరెపల్లి, సంకెపల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సంకెపల్లి, ఆరెపల్లిలో కలిపి 584 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. వేములవాడ ఆర్డీవో మధుసూదన్, సర్పంచ్‌లు నవీన, జింక సునీత, నాయకులు చింతపల్లి శ్రీనివాసరావు, లింగయ్య, జింక శ్రీధర్, శంకర్ తదితరులున్నారు.



కోనరావుపేట: వట్టిమల్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ

తంగళ్లపల్లి: బస్వాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పూర్మాని మంజుల రాంలింగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొడిశెల నీరజ, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, మహిళా అధ్యక్షురాలు హారికా రెడ్డి, ఎంపీడీవో పి.లచ్చాలు, ఏపీఎం బత్తిని పర్శరాములు, జేఈ రాజనర్సు, కాంగ్రెస్ నాయకులు చుక్క రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డీ. పుష్పలత, ఎంపీడీఓ నల్లా రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దేశాయిపల్లి, జగ్గారావుపల్లి, దుండ్రపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. డీసీఎమ్మెస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, సర్పంచులు రాజగోపాల్‌రెడ్డి, సౌందర్య, కరుణ, సెస్‌డైరెక్టర్ సుధాకర్, మధు, ఎంపీవో ప్రణీత, ఎంపీవో గంగాతిలక్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లి, చీకోడు, గోపాల్‌పల్లె, మోర్రాయిపల్లె గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రమాదేవి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్‌లు జ్యోతి, రజిత, నరేశ్, అధికారులున్నారు.

1,175 దరఖాస్తులు

వీర్నపల్లి: మండలంలో శుక్రవారం నాటికి ప్రజాపాలనకు 1,175 దరఖాస్తులు వచ్చాయని మండల అభివృద్ధి అధికారి బంగారు నరేశ్ కుమార్ అన్నారు. అడవిపదిరలో 192, బాబాయి చెరువు తండాలో 88, బంజేరులో 142, బావుసింగ్ తండాలో 171, భూక్యతండాలో 164, ఎర్రగడ్డ తండాలో 169, గర్జనపల్లిలో 107, జవహర్ తండాలో 142 దరఖాస్తులు వచ్చాయి. భూక్యతండాలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీపీవో రవీందర్ పరిశీలించారు. మండల అధికారులు, తహసీల్దార్ ఉమారాణి, డీటీప్రవీణ్ కుమార్, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామంలోని మైసమ్మ చెరువు నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాయిని దేవయ్య అధ్యక్షుడిగా ఎనికయ్యారు. వైస్ చైర్మన్‌గా యాద శ్రీనివాస్, కోశాధికారిగా యాద మల్లేశం, రైటర్‌గా గోనె నాగరాజు, సలహదారులుగా మహబూబ్, కిషన్, గొల్లపల్లి మల్లేశం, శ్రీనివాస్ 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. పాలకవర్గ సభ్యులు చెరువు అభివృద్ధికి కృషిచేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని లేఖ



లేఖను చూపుతున్న నాగరాజుగౌడ్

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డికి బీజేపీకి చెందిన పదోవార్డు కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ శుక్రవారం లేఖ ద్వారా పలు సమస్యలపై విన్నవించారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పదో వార్డులోని చిన్నబోనాల చెరువు పూడికతీత, మరమ్మతు, రెండు గేట్ల రిపేరు, కట్ట వెడల్పుతో పాటు మత్తడి నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. వర్షాలకు పడిన గండిని పూడ్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దచెరువు పనులు చేయించాలని వార్డు ప్రజల కోరారు.